క్లుప్తంగా

పోచమ్మతల్లికి బోనాలు



వెంకటాపురం(ఎం): మండలంలోని నల్లగుంట గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా పోచమ్మతల్లికి విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు బోనాలు సమర్పించారు. ప్రతీ ఇంటి నుంచి బోనాలతో బయలుదేరి గ్రామ దేవతలైన బొడ్రాయి, మహాలక్ష్మి, పోచమ్మతల్లికి బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. సంఘం నాయకులు గుగ్గిల్ల రమణయ్య, పెద్ద నర్సయ్య, శ్రీనివాస్, మురళి, విజయ్ తదితరులు ఉన్నారు.

హామీలను నెరవేర్చాలి

ములుగు రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్య జంపన్న డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుతో ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య బీమా, హౌసింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు.

కణతికి ఆపరేషన్



ములుగు రూరల్: గోస్‌పల్లి గ్రామానికి చెందిన అగబాయ్, బండారుపల్లి గ్రామానికి చెందిన ప్రమీల ఇద్దరు కొంత కాలంగా రొమ్ము కణతితో బాధపడుతూ ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరికి వైద్య పరీక్షలు నిర్వహించగా రొమ్ము కేన్సర్ నిర్ధారణ అయింది. కాగా, బుధవారం ప్రభుత్వ ఆస్పత్రి జనరల్ సర్జన్ వినయ్, భారతి, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆపరేషన్ చేసి రొమ్ము కేన్సర్ కణతిని తొగించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



చిట్యాల: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హేమ అన్నారు. బుధవారం మండలంలోని ఒడితల గ్రామంలోని శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొవద్దని సూచించారు. ఎట్టి పరిస్థితిలో ఏపీకే ఫైల్స్‌ని డౌన్‌లోడ్ చేయకూడదని పేర్కొన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ సతీశ్, పోలీస్ సిబ్బంది లాల్‌సింగ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



భూపాలపల్లి అర్బన్: మేడ్చల్ జిల్లాలో ఈ నెల 19 నుంచి 22 వరకు నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా శ్రేయస్సు కోసం చర్చలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని మేధావులు, యువకులు, ప్రజా సంఘాల నాయకులు తరలిరావాలని కోరారు. సుధాకర్‌రెడ్డి, సోతుకు ప్రవీణ్‌కుమార్, చంద్రమౌళి, యాకూబ్‌పాషా, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కాటారం: మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన వీరగోని కిరణ్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కిరణ్‌గౌడ్ కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో గ్రామానికి చెందిన తోటి స్నేహితులు, పెద్దలు రూ.1.30 లక్షల విరాళాలు సేకరించి బుధవారం ఆస్పత్రిలో కుటుంబ సభ్యులకు అందజేశారు.

పరామర్శ

టేకుమట్ల: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రకాశ్‌రెడ్డి మాతృమూర్తి లక్ష్మీబాయి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ పరామర్శించారు. రవీందర్, గాంధీ, శాస్త్రాల కిరణ్, బండి సదానందం ఉన్నారు.

వారసంతల్లో సౌకర్యాలు కరువు

లక్షల్లో ఆదాయం.. వసతులు శూన్యం
- రోడ్లపై కొనసాగుతున్న నిర్వహణ
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



కమలాపురంలో ఎలాంటి సౌకర్యంలేని స్థలంలో కొనసాగుతున్న సంత

మంగపేట: జిల్లాలోని వివిధ మండలాల్లో వారాంతపు సంతల్లో సౌకర్యాలు లేక వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులకు పడుతున్నారు. జిల్లాలోని మంగపేట, ఏటూరునాగారం, వెంకటాపురం(కె), వాజేడు, గోవిందరావుపేట, ములుగు, మల్లంపల్లి మండలాల్లో వారాంతపు సంతల వేలం పాటల ద్వారా ఒక్కో గ్రామ పంచాయతీకి ప్రతీ సంవత్సరం రూ.లక్షల్లో ఆదాయం వస్తోంది. ఆదాయం వస్తున్నా సంత నిర్వహణకు ప్రత్యేక స్థలాలు, షెడ్ల ఏర్పాటు చేయక పోవడంతో వ్యాపారులు రోడ్లపైనే సంత కొనసాగిస్తున్నారు. వార వారం తైబందీ రుసుం వసూలు చేస్తున్న పంచాయతీ అధికారులు సంతల్లో ఏర్పాట్లు చేయక పోవడంతో వ్యాపారులు తాత్కాలికంగా టార్పాలీన్ల నీడన వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో ఉదయం నుంచి ఎండలో ఉండాల్సి రావడంతో ఆకుకూరలు, కూరగాయలు, పండ్ల వంటివి వేడి కారణంగా వడలిపోతున్నాయని, వర్షం వస్తే ఖరీదైన సామగ్రి తడిసి పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని చిరువ్యాపారులు వాపోతున్నారు. అలాగే సంతకొచ్చే వినియోగదారులకు సైతం తిప్పలు తప్పడం లేదు.

ఎండలోనే మూగజీవాలు

జిల్లా కేంద్రానికి అతి దగ్గరలోని మల్లంపల్లి, జంగాలపల్లిలో మూగజీవాల విక్రయ సంతలు కొనసాగుతోంటాయి. జిల్లా నుంచే కాకుండా ఉమ్మడి ఖమ్మం, కరీంనగర్ జిల్లాల నుంచి వచ్చి ఇక్కడ మూగజీవాల క్రమవిక్రయాలు నిర్వహిస్తుండడంతో ఒక్కో పంచాయతీకి రూ.లక్షల్లో ఆదాయం ఉంటుంది. అయినప్పటికీ సంతలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంతకు వచ్చే మూగజీవాల ఎండలోనే ఉండాల్సిన పరిస్థితి.

మాటలకే పరిమితం..

వారాంతపు సంతల నిర్వహణకు ప్రత్యేక స్థలాలు కేటాయిస్తామని, సౌకర్యాల కల్పనకు నిధులు కేటాయించి ఆధునిక హంగులతో నిర్మిస్తామని పాలకుల మాటలు నీటి మూటలుగా మిగిలిపోతున్నాయి. శిస్తు చెల్లిస్తూ వ్యాపారం చేస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నా అధికారుల తీరు విమర్శలకు తావిస్తోంది. కాగా, వారాంతపు సంతలను మార్కెట్‌లుగా తీర్చిదిద్దేదుకు కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అవకాశం కల్పించింది. ప్రతీ మండలానికి ఒకటి లేదా రెండు చొప్పున సంతల నిర్వహణకు ఆయా పంచాయతీ అధికారులు రెవెన్యూ శాఖ ద్వారా ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసి, సామర్థ్యానికి అనుగుణంగా సౌకర్యాల కల్పనకు షెడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.5 నుంచి రూ.25 లక్షల వరకు ఈజీఎస్ నిధులను కేటాయించవచ్చు. ఈ పథకం అమలులో ఉన్నా జిల్లాలో ఇప్పటివరకు వినియోగించిన దాఖలాలు లేవు. అధికారులు స్పందించి సంతలో వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.



మంగపేటలో ప్రధానరోడ్డుపై వర్షంలో కొనసాగుతున్న సంత

కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపిస్తాం..



జిల్లాలో రోడ్లపై కొనసాగుతున్న సంతలకు ప్రత్యేక స్థలాలను కేటాయింపు, సౌకర్యాల కల్పనకు ఈజీఎస్ నిధుల కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ ప్రతిపాదన నివేదిక పంపిస్తాం. అనుమతులు వచ్చిన వెంటనే పరిశీలించి పనులు ప్రారంభిస్తాం.

ఒంటేరు దేవరాజ్,
జిల్లా పంచాయతీ అధికారి

ముర్రుపాలు తప్పనిసరి తాగించాలి



ములుగు రూరల్: మాట్లాడుతున్న సీడీపీఓ శిరీష



వాజేడు: మాట్లాడుతున్న అంజమ్మ

- సీడీపీఓ శిరీష

ములుగు రూరల్: పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలని సీడీపీఓ శిరీష తెలిపారు. మల్లంపల్లి మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారం అన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎంపీఓ హనుమంతరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కమరున్నీసాబేగం, సరస్వతి, రమాదేవి, అనంతలక్ష్మి, కావ్య, కళావతి తదితరులు ఉన్నారు.

వాజేడు: పుట్టిన ప్రతీ బిడ్డకు తల్లిపాలనే పట్టించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అంజమ్మ అన్నారు. మండల పరిధిలోని భువనపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే తాగించాలని అన్నారు. పేరూరు ప్రాథమిక కేంద్రం హెచ్ఈఓ వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రులలోనే డెలివరీ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగులతో పిల్లల్లో రక్తహీనత

- పీహెచ్‌సీ వైద్యాధికారి చిరంజీవి



మాట్లాడుతున్న డాక్టర్ చిరంజీవి

ఎస్ఎస్‌తాడ్వాయి: నులిపురుగులతో పిల్లల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనత ఏర్పడుతుందని తాడ్వాయి పీహెచ్‌సీ వైద్యాధికారి అడెపు చిరంజీవి అన్నారు. ఈ నెల 11న నిర్వహించనున్న నులిపురుగుల కార్యక్రమంపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పీహెచ్‌సీ, కాటాపూర్, కొడిశాల పీహెచ్‌సీ సిబ్బంది, ఇతరశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన గ్రామాల్లోని పిల్లలను గుర్తించి అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. వైద్య సిబ్బంది, మండల అధికారుల సమన్వయంతో ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ రేగ కేశవరావు, ఎంపీఓ శ్రీధర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మండల బంద్ విజయవంతం



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

వెంకటాపురం(కె): మండలంలోని రోడ్ల పనులకు మరమ్మతు చేయించాలని కోరుతూ.. సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన మండల బంద్ విజయవంతం అయింది. బంద్ నేపథ్యంలో మండలంలో దుకాణాలు, హోటళ్లు, పెట్రోల్ బంక్‌లు తెరుచుకోలేదు. ఆటోలు, బస్సులు తిరుగలేదు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని రోడ్ల మరమ్మతు పనులకు ప్రభుత్వం రూ.వంద కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్లు గంతలమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే తమకు ఏమిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్యానం వాసు, కొపపుల రఘుపతి, కుమ్మరి శ్రీను, కట్ల నర్సింహాచారి, వంకా రాములు, చిట్టెం ఆదినారాయణ, తోట నాగేశ్వరావు, దామోదర్ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



వెంకటాపురం(కె): మరికాలలో..



వాజేడు: పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

- కొండాయి వైద్యాధికారి ప్రణీత్‌కుమార్

కన్నాయిగూడెం/ఏటూరునాగారం: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని కొండాయి వైద్యాధికారి ప్రణీత్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఐలాపూర్ గొత్తికోయగూడెల్లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది భాస్కర్‌రావు, జయలక్ష్మి, మల్లేశ్వరీ తదితరులు ఉన్నారు.

ములకనపల్లిలో..

వాజేడు: మండల పరిధిలోని ములకనపల్లిలో పేరూరు వైద్యాధికారి రాహిల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 40 మంది రోగులను పరీక్షించి మందులను అందజేశారు. మలేరియా తీవ్రత ఉండ వచ్చనే అనుమానంతో 30 మంది నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఆయన వెంట హెచ్ఈఓ వేణుగోపాల కృష్ణ, తిరుపతి, శ్రీను, ఆశ కార్యకర్త ఉన్నారు.



ఐలాపూర్‌లో పరీక్షలు చేస్తున్న వైద్యుడు

మరికాలలో..

వెంకటాపురం(కె): మండల పరిధి మరికాల గ్రామంలోని ఆరోగ్య మందిర్‌లో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 22 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జ్యోతి, డీపీఎంవో సత్యనారాయణ, హెచ్ఈఓ కోటిరెడ్డి, సిబ్బంది యాకలక్ష్మి, వెంకటేశ్వర్లు, రవి, రాజు, ఆదిలక్ష్మి తదితరులు ఉన్నారు.

28 వరకు అడ్మిషన్లు

వాజేడు: ఐటీఐ/ఏటీసీలో చేరడానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వాక్ ఇన్ అడ్మిషన్లకు హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 28 వరకు అడ్మిషన్లు ఉంటాయన్నారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు హాజరై సీటు పొందవచ్చన్నారు.

బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో రక్షాబంధన్



జవాన్లకు రాఖీ కడుతున్న స్వరూప

ములుగు రూరల్: జిల్లా కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు స్వరూప ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచర్ల సీఆర్‌పీఎఫ్ 39 బెటాలియన్ జవాన్లకు రాఖీ కట్టి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, నాయకులు చందా జ్యోతి, బాసని సుగుణ, మహాలక్ష్మి, గంగా, నిర్మల, భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

'రాజీవ్ యువ వికాసం' అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రత్నం ప్రవీణ్



మాట్లాడుతున్న రత్నం ప్రవీణ్

గోవిందరావుపేట: రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రత్నం ప్రవీణ్ అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో పస్రా ప్రజా సంఘాల కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రవీణ్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించడానికి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలను ఇస్తామని రూ.6 వేల కోట్లు కేటాయించింది అని అన్నారు. ఈ పథకానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు 16 లక్షల 25 వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం జూన్ 2 రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేసి వాయిదా వేసిందన్నారు. జిల్లా కార్యదర్శి బలుసుపాటి నరేష్, ఉపాధ్యక్షుడు కృష్ణ బాబు, లాజర్, అరుణ్, శ్రవణ్ తదితరులు పాల్గన్నారు.

కోట కాల్వ పూడికతీత పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న వెంకటకృష్ణ

గోవిందరావుపేట: కోట కాల్వ పూడికతీత పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. లక్నవరం సరస్సు నుంచి పంటలకు సాగునీరు అందించే కోట కాల్వ పూడికకు నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్క, సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌లకు ధన్యవాదాలు తెలిపారు. పన్నాల ఎల్లారెడ్డి, చింత క్రాంతి, శ్రీనివాస్ రెడ్డి, రవి, జగ్గారావు, రైతులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ముగ్గురు మైనర్ల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ములుగు రూరల్: ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డి వైన్స్‌లో జరిగిన చోరీ కేసులో ముగ్గురు మైనర్లను అరెస్ట్ చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల అర్ధరాత్రి రాత్రి రెడ్డి వైన్ షాపులో 15 వేల విలువ చేసే సిగరెట్లు, వైన్ షాపు కౌంటర్ నుంచి రూ.లక్ష ఆరవై వేల నగదు, రూ. 22200ల విలువ చేసే మద్యం సీసాలు చోరీకి గురయ్యాయి. సీసీ పుటేజీ ఆధారంగా ముగ్గురు మైనర్ నిందితులను పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకోని విచారణ చేయగా నేరం చేసినట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. నిందితులను జువెనైల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపర్చనున్నట్లు తెలిపారు. పూర్తి దర్యాప్తు కొనసాగుతుందని అన్నారు.

నిరంతరం వెలుగుతున్న వీధిలైట్లు



మల్లూరులో పగలు వెలుగుతున్న వీధిలైట్లు

మంగపేట: మండలంలోని మల్లూరులో 20 రోజుల నుంచి వీధిలైట్లు 24 గంటలు వెలుగుతూనే ఉన్నాయి. లైట్లకు ఆన్ ఆఫ్ చేయకుండా వదిలేయడంతో పగలు రాత్రి అనే తేడా లేకుండా నిత్యం వెలుగుతూనే ఉంటున్నాయి. వేలాది రూపాయలతో ఏర్పాటు చేసిన వీధిలైట్లు అలాగే వదిలేస్తే కాలిపోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లను రాత్రి వేళల్లో మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి

ఏటూరునాగారం: జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



ఎస్ఎస్‌తాడ్వాయిలో..



ప్రొఫెసర్ జయశంకర్‌సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం శ్రమించిన మహోన్నత వ్యక్తి మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.



వాజేడు: తహసీల్దార్ కార్యాలాయ వద్ద..



వాజేడు: ఎంపీడీఓ కార్యాలయంలో..



ఏటూరునాగారం: పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ రేణుక



ఏటూరునాగారంలో..

గద్దర్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

ములుగు రూరల్: జిల్లా కేంద్రంలో కళాకారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం గద్దర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజా సంఘాల జేఏసీ నాయకులు ముంజాల భిక్షపతి, రాగుల శంకర్, రాంబాబు, రాధిక, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.